## 1కొరింథీ. 14:33లో చోటుచేసుకున్న వివాదము ఎలాంటిది?

**Key Term**
**punctuation**
**Translators must choose**

ప్రాచీన గ్రీకు ప్రతులలో విరామచిహ్నాలు - కామాలు, ప్రశ్నగుర్తులు, కొటేసన్లు, ఫుల్‌స్టాప్‌లు వంటివి లేవు. ఈ భాషా వివరణ చాలా చిన్నదిగా కనిపించినప్పటికి, వాక్యభాగమును తర్జుమాచేసి వివరించే సమయములో అతి గొప్ప వ్యత్యాసమును తీసికొచ్చేదిగా వుంటుంది. ఉదహరణకి, 1కొరింథీ. 14:33లో వున్న కాలపు గుర్తు పౌలు సంఘానికిచ్చిన ఆదేశములోని అర్ధమును మార్చివేసింది.

"అలాగే దేవుడు సమాధానమునకే కర్త గాని అల్లరికి కర్త కాడు, పరుశుద్ధుల సంఘములన్నిటిలో స్త్రీలు మౌనముగా వుండవలెను"

"అలాగే **పరుశుద్ధుల సంఘములన్నిటిలో దేవుడు సమాధానమునకే కర్త** గాని అల్లరికి కర్త కాడు. స్త్రీలు సంఘములో మౌనముగా వుండవలెను"

**ఇక్కడ పౌలు కోరుచున్నది 'స్త్రీల మౌనమా?" లేక "సంఘములో సమాధానమా?"**

మూల ప్రతులలలో ఫుల్‌స్టాప్ లేదుగనుక అనువాదకులు వచనము ఎక్కడి వరకు వున్నదో గుర్తించాలి. వివిధకరాల బైబిలు తర్జుమాలలో ఫుల్‌స్టాప్‌లను ఆయా భాగాలకు జత చేసారు. ఈ వచనభాగములో 'పరిశుద్ధుల సంఘములన్నిటిలో' అనునది ముందు భాగములోనిదా లేక తర్వాతి భాగములోనిదా గమనించాలి. ఫుల్‌స్టాప్ సమాధానము తర్వాత వచ్చినట్లయితే సంఘములన్ని టిలో స్త్రీలు మౌనముగా వుండవలెను అను అర్ధము వర్తిస్తుంది. అయితే ఫుల్‌స్టాప్ పరిశుద్ధులు తర్వాత వచ్చినట్లయితే సమస్త సంఘాలలో దేవుడు సమాధానమునకే కర్త గాని అల్లరికి కర్త కాడు అని అర్ధము వస్తుంది. ఫుల్‌స్టాప్‌ను బట్టి గొప్ప సమస్య ఏర్పడింది. వీటిలో ఏది సరైనదో మనమెలా గుర్తించగలము?

**మనము ఎలా తెలుసుకోగలము....**

1. 1కొరింథీ. 14లో మూడు గుంపులవారిని మౌనముగా వుండవలెనని పౌలు సెలవిస్తున్నాడు: భాషలు మాట్లాడేవారు, ప్రవచించువారు, మరియు స్త్రీ సమాజం. అతడు మూడు గుంపుల వారికి మాట్లాడుటకు స్వేచ్ఛనిస్తున్నాడు. (1కొరింథీ. 14లో మెలిక (చియాస్మ) వున్నదా, అసలు మౌనముగా వుండవలసినదెవరు? ఒన్ పేజర్ చూడండి). ఈ మెలిక నిర్మాణమందు, పౌలు తన ముఖ్య ఉద్ధేశమును కొరింథీలో వు1ఃన్న సంఘానికి నాలుగు సార్లు జ్ఞాపకము చేస్తున్నాడు. మొదటిగా సంఘము క్షేమాభివృద్ధి నొందాలి (14:26)రెండవదిగా సమాధానముగా వుండాలి (14:33), మూడవదిగా తెలియనివాడుగా వుండకూడదు (14:37-38), నాల్గవదిగా క్రమముగా వుండాలి (14:40). కాబట్టి "పరిశుద్ధుల సంఘములన్నిటిలో " అనగా విశ్వవ్యాప్త

మైన అన్ని సంఘాలకు ఇవి వర్తించే ఆదేశాలుగా వున్నాయి. సంఘములన్నిటిలో దేవుని సమాధానమును క్రమమును వుండవలెను.

2. బైబిలుపరమైన వ్యాకరణ ప్రక్రియను ఒకసారి అలా వుంచి, స్త్రీలు ప్రార్థనచేయునప్పుడు ప్రవచించునప్పుడు తమ విషయమై ఎట్టి జాగ్రత్తను కలిగివుండాలో అనేది 1కొరింథీ.11లో పౌలు స్పష్టీకరించాడు. దానికి ముందున్న అధ్యాయాలలో అతడు ఏమి వ్రాసాడో అనేది కూడా మరచిపోలేదు. బహిరంగారాధనలలో స్త్రీలు మాట్లాడుటను గూర్చి మర్యాదక్రమమును తెలియచేసిన పౌలు, వెంటనే పరిశుద్ధుల సంఘములో స్త్రీ మౌనముగా వుండాలని చెప్పుటల అర్థములేనివాడుగా మాట్లాడుతున్నాడా? లేదు!

3. దేవుడు అన్ని కాలాలలో అన్ని సందర్భాలలో అన్ని ప్రదేశాలలో అన్ని సమావేశాలలో స్త్రీలు మౌనముగా వుండాలని కోరుతున్నట్లు నీ హృదయములో అనుకొనుచున్నావా? అలాగైతే, స్త్రీల ం ఎన్నడూ పాటలు పాడకూడదు, సాక్ష్యాలు చెప్పకూడదు, ప్రార్థనలు గట్టిగా చేయకూడదు, పిల్లలకు బోధ చేయకూడదు, ప్రకటనలు చేయకూడదు, వాక్యము ప్రకటించకూడదు. ఇంకెప్పుడూ అలా వుండిపోవల్సిందే!

## పౌలు నాలుగుసార్లు "ఆరాధనలోని క్రమమును" గూర్చి నొక్కిచెప్పాడు

### ముగింపు

వాక్యభాగమంతటా పౌలు ఆరాదనలోని "క్రమమును" గూర్చి నొక్కిపలుకుతున్నాడు. 1కొరింథీ.14లో సమాధానముతో కూడిన ఆరాధనను జరిగించుటను గూర్చి చెప్పబడిన నాలుగు సందర్భాలు మొలికను (చియాస్మ) తీసివేసాయి. పౌలు దీనిని గూర్చి బహు స్పష్టముగా తెలియచేసాడు. ఫుల్‌స్టాప్ సరైన స్థలములో పెట్టకపోవుట వలన కలవరము ఏర్పడింది. ప్రతి సంఘము దైవ క్రమమును సమాధానమును కలిగివుండవలెను.

**నాలుగు ముఖ్యమైన ప్రశ్నలు**

1. ఈ అద్యయనం దేవుని గూర్చి మనకేం బోధించుచున్నది?
2. ఇది మానవుని గూర్చి మనకేమి తెలియచేయుచున్నది?
3. ఇందులో నేను లోబడవలసిన ఆజ్ఞ ఏది?
4. దీనిని నేను ఎవరితో పంచుకోవాలి?